APTEL/25/A2844

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 29 క్రిష్ణా, గురువారం 23- 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-




## గిరిజాతి లేగదూడకు శస్త్ర చికిత్స



పెడన,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 22 కృష్ణాజిల్లా పెడన నియోజవర్గం గూడూరు మండల పరిధిలోని తరకటూరు సౌభాగ్య గోశాలకు చెందిన గిరిజాతి లేగదూడకు గూడూరు వెటర్నరీ డిస్పెన్సరీ విద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. గోశాలలో మంగళవారం సాయంత్రం గిరిజాతి గోవు లేగదూడకు జన్మనిచ్చింది. అప్పుడే పుట్టిన లేగదూడ పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో గోశాల నిర్వాహకులు లేగదూడను గూడూరు వెటర్నరీ డిస్పెన్సరీ వచ్చారు. వెంటనే స్పందించిన డాక్టర్ మీర్ అల్తాఫ్ హుస్సేన్ లేగదుడకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇచ్చి , గాయానికి శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం లేగదూడ ఆరోగ్య పరిస్తితి నిలకడగా ఉందని, త్వరలో పూర్తి స్థాయిలో కోలుకుంటుందని వైద్యాధికారి తెలిపారు.

## రెండవ పంటకు సాగుదురురెండవ పంటకు సాగు నీరు కోసం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను కలిసిన రైతులు



పెడన,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 22 పెడన నియోజకవర్గం లో రైతులు తమ సమస్యలను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో తెలియచేయడం జరిగింది బంటుమిల్లి ప్రధాన కాలువ పరిధిలోని పెడన బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లోని సాగు భూములు అత్యధికల చౌడు భూములే అన్న విషయం తమకు విదితమే. ఆ భూములు వరి సాగుకు తప్ప మరే ఇతర పంటలకు అనుకూలంగా ఉండవు. ఈ స్థితిలో బంటుమిల్లి ప్రధాన కాలువ పరిధిలో దాదాపు 5 సంవత్సరాలుగా కృష్ణా పరివాహక ప్రాంతంలో నీరు అందుబాటులో ఉన్న రెండో పంట దాళ్వాకు సాగునీరు విడుదల చేయలేదు. దీని కారణంగా భూములు చౌడుబారి సాగుకు అనుకూలంగా లేక దిగుబడులు రావడంలేదు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోను 4 సంవత్సరాలు రెండో పంటకు సాగునీరు విడుదల చేయలేదు. రెండో పంట లేక భూమి సారం తగ్గిపోయి దిగుబడులు రాక కౌలు రైతులు వ్యవసాయం చేసేందుకు ముందుకు రావడంలేదు. చేసినవారు నష్టపోతున్నారు కౌలు బస్తాలు తగ్గిపోతున్నాయి. రెండో పంట దాళ్వా ఇవ్వని కారణంగా రైతులు పాలకులను, అధికారులను దూషణభూషణలు చేస్తున్నారు. ఈ స్థితిలో ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో నీరు అందుబాటులో ఉన్నందున బంటుమిల్

## నఖిలీ మద్యం పట్ల ప్రభుత్వం ఉక్కుపాదం

### వైన్ షాపును తనిఖీ చేసిన కాగిత



పెడన,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 22 నఖిలీ మద్యంను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తుందని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలో పర్యటించిన ఆయన బస్టాండ్ సెంటర్లోని దేవీ వైన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వయంగా బాటిల్ ను పరిశీలించారు. ఇటీవల ప్రభుత్వ నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు సురక్ష యాప్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ యాప్ ద్వారా ఎమ్మెల్యే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మద్యం లోని నాణ్యతను పరిశీలించారు. నాణ్యమైన మద్యాన్ని అందించటమే తమ ధ్యేయమన్నారు.

## పీ ఫోర్ విధానములో పూర్వ విద్యార్థుల మార్గదర్శకాలు

### సమాజానికి మేలు చేసి మంచి పనులు



పెడన,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 22 ఎడన సీఎం చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు పి ఫోర్ విధానములో పూర్వ విద్యార్థులు మార్గదర్శకులుగా మారి సమాజానికి మేలు చేసే మంచి పనులు చేయాలని ఎంఈఓ సలోమి అన్నారు. 1995..96 సంవత్సరంలో పట్టణంలోని భర్త జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తమతో పాటు చదువుకుని ఇటీవల మృతి చెందిన కొఠారి మురళి దర్ జ్ఞాపకార్థం తమకు విద్యాదానం చేసిన హైస్కూల్ కు లక్ష రూపాయలు విలువ చేసే నాలుగు బీరువాలు బహుకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ సలోమి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు విద్యాంజలి ప్రభుత్వ యాప్ లో తమ పేర్లను నమోదు చేసుకుని తమకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆమె సూచించారు తమకు విద్యా నం పెట్టిన పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పాటు అందించటం మంచి సాంప్రదాయమన్నారు. హెచ్ఎం





ఇందిరా మాట్లాడుతూ తమ హైస్కూల్ పూర్వ విద్యార్థులు హైస్కూల్ కు బీరువాలు బహుకరించినందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.కాగా తొలుత వ్యవస్థాపకులు బట్ట జ్ఞాన కోటయ్

## జాతీయ కత్తి యుద్ధ పోటీలకు ఏకత్వా విద్యార్థిని ప్రత్యుష ఎంపిక




వీరులపాడు, అక్టోబర్ 22(క్రైమ్ కౌంటర్ న్యూస్) మణిపూర్ రాష్ట్రంలోని ఇంపాల్ నగరంలో గల ఖుమన్ లాంపాక ఇండోర్ స్టేడియంలో నవంబర్ 3వ తేది నుండి 8వ తేది వరకు జరగబోయే జాతీయ సబ్ జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ పోటీలకు వీరులపాడు మండలం, పొన్నవరం లోని ఏకత్వ పాఠశాల విద్యార్థిని వేమిరెడ్డి ప్రత్యూష ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ అమరనేని మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అక్టోబర్ 18, 19వ తేదీలలో కాకినాడలోని లక్ష అంతర్జాతీయ పాఠశాల ఇండోర్ హాల్ నందు నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ పోటీలలో ఇప్పి వ్యక్తిగత బాలికల విభాగంలో కాంస్య పథకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా తిరిగి రావాలని మనోజ్ బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా వీరికి ఉత్తమ శిక్షణ ఇస్తూ విజేతలుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి, ఫెన్సింగ్ శిక్షకులు విజయ్ కుమార్ గోగులమూడి ని ఎంతగానో అభినందించారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఉన్నాయని తొలగించిన రెవెన్యూ అధికారులు



'రీ సర్వేతో రైతుకు భద్రత పెరుగుతుంది. ఎల్పీ నెంబర్లు కేటాయించిన భూములకు ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్ల కు తావుండదు. భవిష్యత్తులో భూముల రిజిస్ట్రేషన్‌లు ఈ విధంగా జరుగుతాయి' అని నాటి వైసీపీ ప్రభుత్వం చెప్పడంతో అంతా సంతోషించారు. కాని, అదే రీ సర్వే రైతులకు అన్యాయం చేస్తుందని ఏ ఒక్కరూ ఊహించ లేదు. హడావుడిగా చేపట్టిన రీ సర్వే తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 1100 ఎకరాలకు చెందిన రైతులు తీరని అన్యాయం చేసింది. పట్టణ పరిధిలోని జువ్వలపాలెం, పెంటపాడు మండలంలోని దర్శిపర్రు రెవెన్యూ భూములు ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్కించలేదు. వెబ్‌ల్యాండ్‌లో భూ ముల వివరాలు కనిపించడంలే దు. ఐదేళ్లుగా రైతులు ఇబ్బందు లు పడుతున్నారు. అధికారులు చుట్టూ తిరుగుతున్నారు. ప్రభు త్వం దృష్టికి సమస్య వెళ్లినా పరిష్కారం కాలేదు. ఎందుకిలా..

తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు దర్శిపర్రు పరిధి లోని 1,100 ఎకరాల రెవెన్యూ భూములు దీనిలో విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో జారీచేసింది. రెవెన్యూ రికార్డులు దర్శిపర్రులోనే ఉన్నాయి. భూమి పన్నులు పెంటపాడు మండల రెవెన్యూ శాఖకే చెల్లిస్తున్నారు. అవే భూముల్లో లే అవుట్‌లు వెలిస్తే మాత్రం తమ పరిధిలోకి వస్తాయంటూ మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటోంది. ప్లాన్‌లు దీని పరిధి లోకి వస్తున్నాయి. ఇక్కడ అధికంగా రుసుము చెల్లించాల్సి వస్తుందన్న ఉద్దేశంతో దర్శిపర్రు పంచాయతీలో ప్లాన్‌లు తీసుకుంటున్న వారు ఉన్నారు. పెంటపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేసుకుంటున్నారు. ఇలా రైతులు తమ భూములను దర్శిపర్రు పరిధిలో ఉ న్నాయం టూ భరోసాతో ఉండేవారు. వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే తర్వాత రైతుల తలరాత తల్లకిందులైంది. తమ వద్ద రికా ర్డులున్నా దర్శిపర్రు రెవెన్యూ నుంచి 1100 ఎకరాల భూమి ని తొలగించారు. అలాగని మున్సిపాలిటీ రెవెన్యూ పరిధి లోకి వ్యవసాయ భూములు తీసుకురాలేదు. అదే జరిగి ఉంటే తాడేపల్లిగూడెం రెవెన్యూ శాఖ సర్వే నిర్వహించి భూములను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసేది.

### డ్రోన్‌పై నెపం

డ్రోన్ తిరగకపోవడంతో సర్వే చేయలేకపోయామని పెంటపాడు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డులన్నీ దర్శిపర్రు రెవెన్యూ పరిధిలో ఉన్నాయి. పెంట పాడు తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను నిర్వహిస్తూ వచ్చారు. సర్వే చేయలేదు. అవే భూముల్లో మున్సిపాలిటీ డ్రోన్ తిప్పింది. కాని, వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయలేదు. పెంటపాడు మండల రెవెన్యూ సిబ్బంది డ్రోన్ తిప్పకపోవ డంతో దర్శిపర్రు, జువ్వలపాలెం భూములను సదరు మం డలం నుంచి తొలగించారు. మున్సిపాలిటీ అప్పట్లో డ్రోన్ తి ప్పింది. మున్సిపాలిటీలో సర్వే పూర్తిచేశారు. వెబ్ ల్యాండ్ లో నమోదు చేయలేదు. ఎల్పీ నెంబర్‌లు కేటాయించలేదు.

గతంలో దర్శిపర్రు రెవెన్యూ అధికారులే పన్ను వసూలు చేశారు. రీ సర్వే ముందుకొచ్చిన తర్వాత పన్ను వసూళ్లను నిలిపివేశారు. అప్పటి నుంచి రైతులు పన్ను చెల్లించలేని దుస్థితిలో ఉన్నారు. రాష్ట్ర భూపరిపాలన శాఖ కమిషనర్ స్థాయిలో సమస్య పరిష్కారం కావాలి. అక్కడ చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా కలెక్టర్‌పైనే భారం మోపుతున్నారు.

# జల్ జీవన్ మిషన్ కాంట్రాక్టర్ల రిలే నిరాహార దీక్ష..!






**826కోట్ల రూపాయిల బకాయిల మొత్తాని వెంటనే విడుదల చైయాలనీ డిమాండ్..!**

**గొల్లపూడి 1సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందించిన ఆర్ దబుల్యూ ఎస్ కాంట్రాక్టర్లు..!**

**ఎన్టీఆర్ జిల్లా,గొల్లపూడి,అక్టోబర్ 22(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జల్ జీవన్ మిషన్ కాంట్రాక్టర్లు నవ్యంధ్ర ఆర్ డాబాల్యూ ఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గొల్లపూడి వన్ సెంటర్ వద్ద పెద్దఎత్తున నిరసన కారిక్రమాన్ని చెప్పటారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందచేసి రాష్ట్ర వ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ ద్వారా ఆర్ డబుల్యూ ఎస్ పనులు చేసిన కాంట్రాక్టర్ల బకాయి 826కోట్ల రూపాయిలు వెంటనే విడుదల చైయాలనీ నినాదించారు.కేంద్ర రాష్ట్రా ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టత్మకంగా చెప్పట్టినా జె జె ఎం బకాయిలు విడదాల అవ్వకపోవటం పట్ల అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండ కట్టారు కాంట్రాక్టర్లు. రాష్ట్రాలోని వివిధ జిల్లాల నుండి సుమారు 2 వందల మంది కాంట్రాక్టర్లు పాల్గొని వారి డిమాండ్లను ప్రభుత్వ అధికారులకు తెలిపరు అనంతరం తమకు న్యాయం చైయాలనీ కూటమి ప్రభుత్వాన్ని వినతిపత్రం ద్వారా కోరారు.

# మచిలీపట్నం అర్బన్ బ్యాంక్ పురోభివృద్ధికి కృషి చేస్తాం



**- కోటి రూపాయల డిపాజిట్ల సేకరణతో ప్రమాణ స్వీకారం చేయనున్నాం**

**- ప్రెస్ మీట్ లో నూతన ఛైర్మన్ దిలీప్ కుమార్**

**- నేడు జరిగే పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి**

**మచిలీపట్నం,( క్రై%శీ% కౌంటర్ )అక్టోబర్ 22** మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పురోభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని నూతనంగా ఏర్పడిన బ్యాంక్ పాలకవర్గం తెలిపింది. గురువారం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఛైర్మన్ దిలీప్ కుమార్ నేతృత్వంలో బుధవారం స్థానిక ఆర్%ఒ%బీ అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ దిలీప్ మాట్లాడుతూ కోటి రూపాయల డిపాజిట్ల సేకరణతో తమ పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయబోతుందన్నారు. గతంలో ఒక వెలుగు వెలిగిన అర్బన్ బ్యాంక్ తర్వాత వచ్చిన ప్రభుత్వాల వల్ల ప్రాధాన్యత కోల్పోయింది. ఏ వర్గాల అభ్యున్నతి కోసమైతే బ్యాంక్ ఏర్పడిందో నేడు ఆ వర్గాలన్నీ దూరమైపోయాయన్నారు. గత పాలకవర్గాలు చేసిన తప్పులను తమ పాలకవర్గం చేయదన్నారు. పదవులు తీసుకుని కాలక్షేపం చేయకుండా అంకిత భావంతో పని చేసి బ్యాంక్ పురోభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సహాయ సహకారాలతో చిరు వ్యాపారులు, మధ్య తరగతి వర్గాలకు తమ బ్యాంకింగ్ సేవలను చేరువ చేస్తామన్నారు. సిబిల్ స్కోర్ తో పని లేకుండా వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా చిరు వ్యాపారులకు తమ బ్యాంక్ ద్వారా పెద్ద ఎత్తున రుణాలు అందిస్తామన్నారు. బ్యాంక్ పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ నెల 23వ తేదీన జరిగే తమ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని జయప్రదం చేయాలని దిలీప్ కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు వేము కోటేశ్వరరావు, నూకల రమాదేవి, గెల్లి అరుణ కుమారి, వంపుగవల చౌదరి, పోతాబత్తుల పాండురంగారావు, సూరిశెట్టి హరికృష్ణ, బొర్రా శ్రీనివాస్, గున్నం నాగరాజన్ పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో విజయనగరం ఆర్డీవోగా చక్రం తిప్పిన భవానీశంకర్

**ఫ్రీహోల్డ్‌కు అనుమతుల్లో నిబంధనలు ఉల్లంఘించారని అభియోగాలు**

**ఇంట్లో సరుకుల కోసం ఇండెంట్లు?**



విశాఖపట్నం జిల్లా డీఆర్‌ఓగా పనిచేసి అమరావతికి బదిలీ అయిన భవానీశంకర్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో టైపిస్టు పోస్టులకు సంబంధించిన నియామకాల్లో ఆర్థిక శాఖకు ఫైల్ పంపించి క్లియరెన్స్ తీసుకోకుండానే కోర్టు ఆదేశాల పేరుతో ఉత్తర్వులు ఇచ్చేశారు. ఇందులో భారీగా లబ్ధి పొందారని ప్రచారం ఉంది. అలాగే తన ఇంటికి అవసరమైన సరకులను తహశీల్దార్ కార్యాలయాల సిబ్బందితో కొనిపిస్తారని ఆర్‌డీఓ శ్రీలేఖ చేసిన ఫిర్యాదులోను కొంత వాస్తవం ఉందని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. విశాఖలోని ఇంటితో పాటు శ్రీకాకుళంలో కుటుంబానికి అవసరమైన సరకులకు కూడా ఇక్కడే ఇండెంట్ ఇవ్వడం విశేషం.ఆయన ఇంతకు ముందు వైసీపీ హయాంలో విజయనగరం జిల్లాలో ఆర్డీవోగా పనిచేశారు. డీపట్టా భూములకు ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి 2022లో అప్పటి విజయనగరం జాయింట్ కలెక్టర్ కిశోర్‌ను నాటి కలెక్టర్ సరండర్ చేశారు. ఇదే వ్యవహారంలో ఆర్‌డీఓ భవానీశంకర్‌తో పాటు మరో నలుగురు తహశీల్దార్లపై కూటమి ప్రభుత్వం వచ్చాక విచారణకు ఆదేశించింది. భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ, జామి మండలాల్లో డీపట్టా భూములను ఫ్రీహోల్డ్ చేయడంలో నిబంధనలను అతిక్రమించారనేది ప్రధాన ఆరోపణ. అలాగే భోగాపురం ఎయిర్‌పోర్టు పరిసరాల్లో ఉన్న డీపట్టా భూములు కొనుగోలు చేసిన వారికి పలు విధాలుగా సహాయపడ్డారు. ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడి మేరకు భవానీశంకర్‌పై చర్యలు తీసుకోకుండా వదిలేశారనేది ప్రధాన ఆరోపణ. ఇంత జరిగిన తరువాత కీలకమైన విశాఖలో డీఆర్వోగా భవానీశంకర్‌ను నియమించారు. ఈ విషయంలో సీఎంఓలోని ఒక కీలక వ్యక్తి ప్రమేయం ఉందని చెబుతారు. ఇదిలావుండగా వైసీపీ హయాంలో పెందుర్తి మండలం ఎస్.ఆర్.పురంలో సుమారు 100 ఎకరాల డీపట్టా భూములను లోపాయికారీగా కీలక ఉన్నతాధికారి ఒకరు బినామీ పేర్లతో కొన్నారు. వాటిని ఫ్రీహోల్డ్ చేయడానికి ప్రతిపాదనలు సిద్ధంచేసే సమయంలో (2024) ఎన్నికలు రావడంతో పెండింగ్‌లో పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ ఫ్రీహోల్డ్ వ్యవహారంపై విచారణ చేపట్టింది. మొత్తం ప్రక్రియను పెండింగ్‌లో పెట్టేసింది. అయితే ఎస్ఆర్.పురంలో భూములు కొనుగోలు చేసిన పెద్దాయన వ్యవహారాన్ని చక్కబెట్టే బాధ్యతను డీఆర్వోకు అప్పగించారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిని విశాఖ ఆర్డీఓ శ్రీలేఖ అడ్డుకోవడంతో విభేదాలు ఎక్కువయ్యాయంటున్నారు. ఇదే పెందుర్తి మండలం ఏకలవ్య నగర్‌లో అంబేడ్కర్ విగ్రహం తొలగింపు వివాదంలో తనకు కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీచేయడం వెనుక డీఆర్వో ప్రమేయం ఉందని ఆర్‌డీఓ శ్రీలేఖ అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే డీఆర్వో అవినీతిపై ఆమె కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. అంతకు ముందు అంటే ఎనిమిది నెలల క్రితం కూడా తనను డీఆర్ఓ వేధిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు సమాచారం.

# గిరిపుత్రులకు దారి కష్టాలు!


**నిలిచిన ఆర్టీసీ బస్సు సేవలు**

**మరమ్మతులు చేయించాలని వేడుకోలు**



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , అక్టోబర్ 22 క్రిష్ణా :** సీతంపేట మన్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏజెన్సీ రహదారులు ఛిద్రమయ్యాయి. దారి పొడవునా భారీ గుంతలు ఏర్పడడంతో మన్యం వాసులకు రహదారి కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఉపాధి హామీ పథకం ద్వారా గిరిశిఖర గ్రామాలకు నిర్మిస్తున్న రహదారులు సైతం కుండపోత వర్షాలకు కొట్టుకుపోయాయి. ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలకు అరకొరగా సేవలందిస్తున్న ఆర్టీసీ సైతం పాడైన రహదారుల్లో సర్వీసులను నిలిపివేసింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో గిరిజనులు ప్రైవేట్ వాహనాలపై ఆధారపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. మరోవైపు ఘాట్‌రోడ్లు సరిగా లేకపోవడంతో ఆటోలు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. మరికొందరు క్షతగాత్రులై ఆసుపత్రి పాలవుతున్నారు. దెబ్బతిన్న రహదారులు ఇవీ..ఏజెన్సీలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా పూతికవలస నుంచి తుంబలి, బొమ్మిక-కడగండి, కడగండి-గుడ్డిమీదగూడ వయా కోడిశ జంక్షన్, సామరెల్లి-అంటికొండ పెద్దగూడ రహదారులు ఛిద్రమయ్యాయి. కారెంకొత్తగూడ- వంబరెల్లి, రశూల్‌పేట- ఎగవదారబ, తొత్తడి -పొంజాడ, కొండాడ -పెద్దగూడ, ముత్యాలు సెంటర్-కోతాం, చిన్నబగ్గ సెంటర్-మోహనకాలనీకు వెళ్లే రహదారులు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి. దీంతో 108 వాహనం కూడా ఆయా గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రవాణా సౌకర్యం లేకపోవడంతో మన్యం వాసులు అటవీ ఉత్పత్తులను వారపు సంతలకు తరలించలేని పరిస్థితి నెలకొంది. విద్య, వైద్యానికి కూడా అవస్థలు తప్పడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో పాడైన రహదారులను ఆర్అండ్‌బీ , పీఆర్, టీడబ్ల్యూ ఇంజనీరింగ్ అధికారులు మరమ్మతులు చేయించి దారి కష్టాలను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.ఆర్టీసీ సర్వీసులు లేక..- పాలకొండ-కోతాం వరకు ఎన్నో ఏళ్ల నుంచి బస్సు సర్వీసు నడుస్తోంది. అయతే కోడిశ- కోతాం వెళ్లే రహదారి పూర్తిగా పాడవడంతో కొన్ని నెలలుగా ఆ మార్గంలో బస్సు సర్వీసును నిలిపివేశారు.

# రైతు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన రైతులు










**పెడన,( క్రై%శీ% కౌంటర్) అక్టోబర్ 22** పెడన నియోజకవర్గం లో రైతులు తమ సమస్యలను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో తెలియచేయడం జరిగింది.బంటుమిల్లి ప్రధాన కాలువ పరిధిలోని పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని సాగు భూములు అత్యధికల చౌడు భూములే అన్న విషయం తమకు విదితమే. ఆ భూములు వరి సాగుకు తప్ప మరే ఇతర పంటలకు అనుకూలంగా ఉండవు. ఈ స్థితిలో బంటుమిల్లి ప్రధాన కాలువ పరిధిలో దాదాపు 5 సంవత్సరాలుగా కృష్ణా పరివాహక ప్రాంతంలో నీరు అందుబాటులో ఉన్న రెండో పంట దాళ్వాకు సాగునీరు విడుదల చేయలేదు. దీని కారణంగా భూములు చౌడుబారి సాగుకు అనుకూలంగా లేక దిగుబడులు రావడంలేదు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోను 4 సంవత్సరాలు రెండో పంటకు సాగునీరు విడుదల చేయలేదు. రెండో పంట లేక భూమి సారం తగ్గిపోయి దిగుబడులు రాక కౌలు రైతులు వ్యవసాయం చేసేందుకు ముందుకు రావడంలేదు. చేసినవారు నష్టపోతున్నారు కౌలు బస్తాలు తగ్గిపోతున్నాయి. రెండో పంట దాళ్వా ఇవ్వని కారణంగా రైతులు పాలకులను, అధికారులను దూషణభూషణలు చేస్తున్నారు. ఈ స్థితిలో ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో నీరు అందుబాటులో ఉన్నందున బంటుమిల్లి ప్రధాన కాలువ నీటిని విడుదల చేసి రైతుల ఆదుకోవాలని కోరారు.

## పోలీసుల అదుపు లో నిందితుడు..చక్కచక్కంగా వ్యవహరించిన ఇబ్రహీంపట్నం పోలీస్..!

**ఘటన జరిగిన 11 రోజుల్లోనే కేసును చెధించిన వైనం..!**

**ఇటీవలే భారీ నగదు చోరీ కేసును సైతం రోజుల వ్యవదిలోనే చెధించి రోల్ మోడల్గా నిలుస్తున్న ఐబీఎం పోలీస్..!**



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 22(క్రైం కౌంటర్ డెస్క్):** కఠినమైన నేరాలు చేసి పారారి లో ఉన్న నేరస్తులను ఇబ్రహీంపట్నం పోలీసులు కేవలం రోజుల వ్యవదిలోనే కట కటాల వెనకకు పంపిస్తున్నారు. ఈ నెల 11వ తేదీ జరిగిన ఒక హత్య కేసులో పరరిలో ఉన్న నిందితుడిని పట్టుకొని సంకెళ్లు వేశారు. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు ఐపీఎస్ ఆదేశానుసరం మరియు మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్ స్పెషల్ టీం ను ఏర్పాటు చేసారు. కేసుకు సంబంధించి అన్ని క్లూస్ మరియు వివరాలు సాంకేతిక పరిజ్ఞానం తో సేకరించి నిందితుడిని బుధవారం పట్టుకున్నట్లు మీడియా సమావేశం లో వెల్లడించారు.కేసు చెందించేందుకు కీలక పాత్ర పోషించిన ఎస్ ఐ సేనాపతి శ్రీనివాసరావు, కానిస్టేబుల్ జె.కనక కుమార్ ,పి వి ఆంజనేయులు, మరియు కానిస్టేబుల్ సంతోష్ లను సీఐ చంద్రశేఖర్ తో పాటు నగర పోలీస్ కమీషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు ఐపీఎస్ అభినందించారు.

